ప్రజాశక్తి

శనివారం 29 జులై 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

పల్నాడు జిల్లాలో

వరిసాగుపై సందిగ్ధం

- నీటి సరఫరాపై వెలువడని ప్రకటన
- ప్రారంభం కాని నారుమళ్లు
- పత్తి సాగుకు రైతులు మొగ్గు

ప్రజాశక్తి -గుంటూరు జిల్లాప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండునెలలు అవుతున్నా సాధారణ విస్తీర్ణంలో ఇప్పటి వరకు 20 శాతం కూడా సాగు చేయని పరిస్థితులు నెలకొన్నాయి. పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలుసాగు అవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం లక్ష ఎకరాల్లోనే పత్తి, ఇతర పంటలు సాగయ్యాయి. వరి సాగు ఇంకా ప్రారంభం కాలేదు. దాదాపు 1.05 వేల ఎకారల్లో వరి సాగు అవుతుందని అంచనా ఉండగా ఇప్పటికి నీటి సరఫరాపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడంతో రైతులు వరి సాగుపై సందిగ్ధంలో ఉన్నారు.

పల్నాడు జిల్లాలో 95 వేల ఎకరాల్లో పత్తి సాగవగా మరో ఐదు వేల ఎకరాల్లో మిర్చి, ఇతర పంటలు సాగయ్యాయి. మిర్చి సాగు కూడా ఇంకా ఊపందుకోలేదు. జిల్లాలో జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 131 మిల్లీ మీటర్లకు శుక్రవారం వరకు 106.9 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇటీవల కోస్తా ప్రాంతం అంతా భారీ వర్షాలు కురిసినా పల్నాడులోని పలు మండలాల్లో ఆశాజనకమైన వర్షాలు నమోదు కాలేదు. జులై నెలలో గత 28 రోజుల్లో మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి, నకరికల్లు, రొంపిచర్ల, ముప్పాళ్ల, నాదెండ్ల, నర్సరావుపేట నిర్ణీత లక్ష్యం కంటే 30 నుంచి 40 శాతం వర్షపాతం నమోదైంది. మిగతా 20 మండలాల్లో అవసరమైన మేరకు వర్షం కురిసింది. పలు మండలాల్లో ఆశాజనకంగా వర్షాలు ఉన్నా ఎక్కువ మంది పత్తి సాగు ప్రారంభించారు. మిర్చికి ఆశాజనకమైన ధరలు ఉన్నా ఇంకా రైతులు నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. నీటి ఎద్దడి, తెగుళ్ల సమస్యల దృష్ట్యా మిర్చిని ఆలస్యంగా సాగు చేస్తారని అధికారులు చెబుతున్నారు.

గుంటూరు జిల్లాలోనూ 20 శాతం

గుంటూరు జిల్లాలో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. కాల్వలకు నీరు వస్తోంది. అయినా సాగు వేగం పుంజుకోలేదు. గతనెలలో అనావృష్టి, ఈనెలలో అతివృష్టి పరిస్థితులు రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. గుంటూరు జిల్లాలో 3.25 లక్షల ఎకరాల సాగు అంచనా ఉండగా ఇప్పటివరకు కేవలం 50 వేల ఎకరాల్లోనే వరి,పత్తి, ఇతరపంటలను సాగు చేశారు. 22 వేల ఎకరాల్లో పత్తి, 25 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. మరో 3 వేల ఎకరాల్లో ఇతరపంటలను వేశారు. వరిసాగుకు అధిక వర్షాలు కూడా అడ్డంకిగా మారాయి. 10 రోజుల క్రితం వేసినపత్తి కొన్ని ప్రాంతాల్లో మొలకదశలోనే పైరు దెబ్బతింది. అలాగే వెదపద్ధతిలో సాగు చేసిన వరి కూడా ఇదేరీతిలో నీట మునిగి దెబ్బతిన్నాయి. జిల్లాలో జూన్ నెలలో 97.1 మిల్లీమీటర్లకు గాను 105.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 164.9 మిల్లీ మీటర్లకు గాను 283.5 వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 18 మండలాల్లో జులైలో అవసరానికి మించి వర్షం కురిసింది. కానీ సాగు మాత్రం జాప్యం జరుగుతోంది. వర్షం కోసం ఎదురుచూస్తున్న సమయంలో అధిక వర్షాలు నమోదు కావడం వల్ల పొలాల్లో నీరు చేరి రైతులు ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా మెట్ట ప్రాంతంలో పత్తి, మిర్చిసాగుకు అధిక వర్షాలు ఆటంకం కలిగించాయి.

విద్యుత్ కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

విద్యుత్ రంగంలో ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతుతోపాటు, ప్రత్యక్ష ఆందోళనలోనూ పాల్గొంటామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక పాత గుంటూరులోని యూనియన్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమాదేవి మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ, జెఎల్ఎం గ్రేడ్-2 (ఎనర్జీ అసిస్టెంట్లు)తో సహా ఏ ఒక్క అంశాన్నీ తేల్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల వేతనాలు చాలా ఎక్కువ అని కొంతమంది ప్రభుత్వ పెద్దలు, ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు అవహేళన చేస్తున్నారని చెప్పారు. 2018 పిఆర్‌సి గడువు ముగిసి 15 నెలలు దాటినా కొత్త వేతన ఒప్పందానికి యాజమాన్యం సిద్ధపడట్లేదని, తెలంగాణ కంటే ఎపిలో విద్యుత్ ఉద్యోగులు 30 శాతం తక్కువ జీతాలు పొందుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంట్రాక్టు స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ.43,162లు ఉంటే, ఇక్కడ మాత్రం కేవలం రూ.20,598లు ఇస్తున్నారని, కార్మికుల సమస్యలను యాజమాన్యంగానీ, ప్రభుత్వంగానీ ఏమాత్రం పట్టించుకో వట్లేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయని మండిపడ్డారు. జూనియర్ లైన్‌మెన్ (గ్రేడ్-2)లు ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేస్తున్నారని, వారి ప్రొబేషన్ డిక్లరేషన్ పూర్తికాని కారణంగా మరణించిన వారి స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టట్లేదని చెప్పారు. ఉద్యోగుల పిఆర్‌సి, కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, వారు నిర్ణయించుకొని చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలో భాగంగా జరుగుతున్న పరిణామాలు, విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సంస్థ రక్షణ కోసం జరిగే పోరాటలో ప్రత్యేక్ష కార్యాచరణలో భాగస్వామ్యం అవుతామని ప్రకటించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఎస్ఎస్ చెంగయ్య, హుస్సేన్‌వలి, ఎన్.రమాసుష్మా, కార్యదర్శులు బి.లక్ష్మణరావు, బి.ముత్యాలరావు, ఎం.భాగ్యరాజు, ఎన్.రమేష్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో విజిలెన్స్ తనిఖీలు

14.15 టన్నుల ఎరువులు స్వాధీనం, 200 లీటర్ల పరుగుమదులు సీజ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రత్తిపాడులోని ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. రికార్డులు సరిగా నిర్వహించని రెండు దుకాణాల నుంచి రూ.1.63 లక్షల విలువైన 14.15 టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు డీలర్లపై కేసు నమోదుకు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మరో దుకాణాల్లో కనీస అనుమతి పత్రాలు లేకుండా వ్యాపారం చేస్తున్నందుకు రూ.1.63 లక్షల విలువ కలిగిన 200 లీటర్ల పురుగు మందుల విక్రయాలను నిలిపేశారు. తనిఖీల్లో వ్యవసాయాధికారి వాసంతి, తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, స్థానిక వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

దుకాణంలో మందులను పరిశీలిస్తున్న అధికారులు

ఆటో నగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

2లో

లోకేష్ యాత్రకు ఉద్రిక్తత తప్పదా?

144 సెక్షన్ అడ్డంకిగా మారనుందా? - పొడిగింపుపై నేడు నిర్ణయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 31వ తేదీ రాత్రికి పల్నాడు జిల్లాలోకి ప్రవేశించనుంది. వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలంలోకి లోకేశ్ పాదయాత్ర చేరుకుంటుంది. ఆగస్టు ఒకటి నుంచి పల్నాడు జిల్లాలో పాదయాత్ర ప్రారంభం అవుతుంది. వినుకొండ, మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు మీదుగా గుంటూరు జిల్లా తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగుతుంది. దాదాపు 15 రోజుల పాటు ఏడు నియోజకవర్గాల్లో యాత్ర అనంతరం ఆగస్టు 16 నాటికి ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తారని టిడిపి వర్గాలు తెలిపాయి.

పల్నాడు జిల్లాలో తరచూ శాంతిభద్రతల సమస్య తలెత్తుతున్న నేపథ్యంలో ఆయన పర్యటనలో ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. ప్రధానంగా వినుకొండ, మాచర్ల, గురజాల తదితర నియోజక వర్గాల్లో వైసిపి టిడిపి ఢీ అంటే ఢీ అంటున్నాయి. గురువారం వినుకొండలో తీవ్ర ఘర్షణ తలెత్తగా నియంత్రణ కోసం పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. వెంటనే తహశీల్దార్ 144 సెక్షన్ విధించారు. ఈనెల 30వ తేదీ అర్ధరాత్రి వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. తర్వాత దాన్ని తొలగిస్తారా? లేదా కొనసాగిస్తారా? అని రాజకీయ వర్గాల్లో తర్జన భర్జనలు జరుగుతున్నాయి. వినుకొండలో ఘర్షణలకు మీరే కారణం అంటే కారణం అంటూ వైసిపి, టిడిపి మధ్య రెండ్రోజులుగా మాటల

2లో

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఏర్పాట్లన్నీ చేయండి

వచ్చేనెల 20-30 తేదీల్లో నిర్వహణపై శాఖల వారీగా పల్నాడు జెసి ఆదేశాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సమీక్షలో మాట్లాడాడుతున్న జెసి శ్యాంప్రసాద్

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో వచ్చేనెల 20-30 తేదీల్లో నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయవంతమయ్యేలా అధికారులు పని చేయాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని స్పందన హాలులో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో జెసి మాట్లాడుతూ క్రీడా ప్రాంగణంలో ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, 24 గంటలు వైద్య సేవలు అందించేలా బృందాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్, స్ట్రెచర్‌లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. విద్యుత్ సరఫరా నిరంతరం ఉండాలని, జనరేటర్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర ఏర్పాటు ఉండాలన్నారు. క్రీడా ప్రాంగణములో ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని సూచించారు. రిక్రూట్‌మెంట్ విధులకు వచ్చే ఆర్మీ సిబ్బందికి వసతి ఏర్పాటు చేయాలన్నారు. అవసమైనచోట సిసి కెమేరాలను శాశ్వత ప్రాతిపదిక ఏర్పాటు చేయాలన్నారు. 6, 7 జిల్లాల నుండి వచ్చే అభ్యర్థులకు అర్థమయ్యేలా గుర్తింపు బోర్డులను, మ్యాపు బోర్డులను అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీక్షలో డిఆర్ఒ వినాయకం, డిఎంహెచ్ఒ డాక్టర్ జి.శోభారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షం నీరు తోడివేత

ప్రజాశక్తి-తాడేపల్లి
గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల నులకపేటలోని ఎర్ర క్వారీ, ఎమ్మెల రామయ్య కాలనీల్లోకి వర్షం నీరు చేరి ప్రజలు ఇబ్బ ందులు పడు తున్నారు. స్థానిక టిడిపి నాయకులు ఎస్కె మస్తా నయ్య, మోహన్ తదితరులు శుక్రవారం డీజిల్ మోటార్లు ఏర్పాటు చేయించి వర్షం నీరు బయటకు పంపే ఏర్పాట్లు చేశారు.

నల్లపాడు జెడ్పీ హైస్కూల్లో జన్‌భాగిదారి

ప్రజాశక్తి-గుంటూరు :పిఎంశ్రీ పథకంలో ఎంపికైన పాఠశాలల్లో జన్‌భాగిధారి ప్రదర్శనలో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమం శుక్రవారం నల్లపాడు, జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయటానికి వ్యాసరచన, వకృత్వం, తదితర పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఎంపికైన పాఠశాలల విద్యార్థులకు ఆయా పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంఒ సాయికృష్ణ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ సిహెచ్.రాజ్యలక్ష్మి, పిసి చైర్మన్ సి.వీరయ్య, హెచ్ఎం ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి -మంగళగిరి :సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎంటిఎంసి కార్యదర్శి ఎస్ ఎస చంగయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో వి వెంగమ్మ అధ్యక్షతన కార్పొరేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో చంగయ్య మాట్లాడారు. మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఆగస్టు ఒకటిన కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తున్నట్లుగా తెలిపారు. ఆగస్టు 7వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో యూనియన్ నాయకులు పి పూర్ణ, జిల్లా కార్యదర్శి ఆర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

పూర్తి కావొచ్చిన ఎత్తిపోతల పనులు

ప్రజాశక్తి-తాడేపల్లి
ఉండవల్లిలోని ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కావస్తున్నాయి. ఇటీవల పనులు కొంతమేర నత్తనడకన నడిచినా రైతుల ఆందోళనతో కాంట్రాక్టర్లు ముందుకొచ్చి పనులు మొదలుపెట్టారు. ఐసిడిసి నిధులు రూ.57 లక్షల వ్యయంతో పంపింగ్ స్కీమ్ నుంచి ఉండవల్లి అమరావతి రోడ్డు వరకు నాలుగడుగుల మందం పైపులైన్ వేస్తున్నారు. ఈ పైపులైన్ ద్వారా ఎత్తిపోతల పథకం నుంచి నీరు వచ్చి రోడ్డు ఇవతల గుంటూరు ఛానల్‌లో కలిపే విధంగా డిజైన్ రూపొందించారు. పైపు నుంచి నీరు వచ్చే చివరి భాగాన నీటి ఫోర్సును తట్టుకోవడానికి సిమెంటు కుండీ నిర్మించాల్సి ఉంది. వారం రోజుల్లో ఈ పనులు పూర్తవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆ మేరకు ఇటీవల కొండవీటి వాగు డిఇ, ఎఇ పనులను పరిశీలించారు. వారంలోపు పనులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు. రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలకు నీటి సరఫరా చేస్తామన్నారు. ఆ విధంగా కాంట్రాక్టర్‌ను ఆదేశించామన్నారు. ఇప్పటికే తాగునీరు ఆలస్యం కావడం వల్ల పంటలు వేసుకోవడంలో ఆలస్యమైందని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంజన్లకు రిపేర్లు రైతులే చేసుకోవాలనడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం జరుగుతున్న పనులను రాజధాని రైతు సంఘం అధ్యక్షులు కె.ఈశ్వరరెడ్డి, వీరాస్వామి, బక్కిరెడ్డి, సంజీవరెడ్డి, ఎస్.కోటేశ్వరరావు, జొన్నా శ్రీను, బసవయ్య, పాపిరెడ్డి తదితరులు పరిశీలించారు.

మెడికల్ కళాశాల 1996 బ్యాచ్ సమ్మేళనం

పులకించిన పూర్వవిద్యార్థులు

ల్యాబ్‌లో ల్యాప్రోస్కోపిక్ పరీక్షలను పరిశీలిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి :గుంటూరు మెడికల్ కళాశాల లో శుక్రవారం 1996 బ్యాచ్ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కళాశాల లో గడిపిన పాత గుర్తు లు, మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి అనుభూతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా జ్యోతి గోల్డెన్ జూబ్లీ సందర్భంగా ల్యాబ్ ను పునరుద్ధరించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మైక్రో స్కోపి పరికరాల ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా జ్యోతి మాట్లాడుతూ కళాశాల అభివద్ధి కి పూర్వ విద్యార్థులు కొత్త మైక్రో స్కోపులు, ప్రొజెక్టర్లు వైద్య పరికరాలను అందచేశారని చెప్పారు. మిగత బ్యాచ్ లు కూడా సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆమె చెప్పారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రులు ప్రాణం పోసి తీర్చిదిద్దితే మెడికల్ కళాశాల జీవిత పాఠాలను నేర్పిందని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన వైద్యం నేర్చుకున్నామని ఆయన గుర్తుచేశారు.ఈ కళాశాల పై ఎంతో మమకారం ఉంటుందనం లో ఏలాంటి సందేహం లేదన్నారు. ఈ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు విలువైన పరికరాలను అందచేయడం సంతోషకరమని ఆయన చెప్పారు.

మానవ అక్రమ రవాణాపై సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ :ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా శుక్రవారం స్థానిక మహిళా ప్రాంగణంలో గిరిజన గురుకుల బాలికల వసతి గృహంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.చంద్రమౌళీశ్వరి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, శిక్షలు గురించి వారికి అవగాహన కల్పిం చారు. మహిళలుగానీ, బాలికలుగానీ, ఆపదలో ఉంటే 100కి ఫోన్ చేయాలని, లేదా షీ టీంకు ఫోన్ చేసి సమా చారం ఇవ్వాలన్నారు. ప్రతిఒక్కరూ ఫోన్‌లో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో మీ ప్రస్తుత లోకేషన్‌ని అందించవచ్చని చెబుతూ యాప్‌పై అవ గాహన కల్పించారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు దినపత్రికలు చదవాలన్నారు. ఎవరైనా అక్రమ రవాణా కు భాద్యులైతే వారు చేసిన నేరాన్ని బట్టి ఏడేళ్ల నుండి యావజ్జీవ కారాగార శిక్షగానీ, మరణశిక్షగానీ విధించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు, లీగల్ కౌన్సిలర్ వాసంతి, పీవోలు విజయ్ కుమార్, దుర్గా భవాని, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏవో మాణిక్యరావు, క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ కోలా సమీర్ కుమార్, ఎఎస్ఐ బేబిరాణి, లక్ష్మీ, వార్డెన్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

కాలేయ వ్యాధికి మందులున్నాయి

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :కాలేయ వ్యాధుల బారిన పడిన వారికి వ్యాక్సిన్, మందులు అందుబాటులో ఉన్నాయని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఒ పి లో వన్ లైఫ్ వన్ లివర్ హెపటైటిస్ అవగాహన పోస్టర్‌ను సూపరిండెంటెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తు న్నారని చెప్పారు. ఈ వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున్న ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని, దీనికి సంబంధించిన పరీక్షలు, మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం హెచ్ ఒ డి డాక్టర్ కవిత, అసిస్టెంట్ ఫ్రొఫెసర్ లు షేక్ నాగూర్ బాషా , డాక్టర్ శివరాం కృష్ణా, పి జి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆటో నగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - పల్నాడు
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటుకు కేశానుపల్లి వద్ద ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మైనర్ ఇరిగేషన్ కాల్వ, హై టెన్షన్ విద్యుత్ వైర్ల విషయమై సంబంధిత అధికారులతో చర్చించారు. ఆటో నగర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్దతురకపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న మైనారిటీ హాస్టల్, ఎస్టీ హాస్టల్ భవనాలను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. పరిశీలనలో ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ రమణనాయక్, ఎపిఐఐసి, గిరిజన సంక్షేమ, మైనారిటీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

లోకేష్ యాత్రకు ఉద్రిక్తత తప్పదా?

(మొదటిపేజీ తరువాయి)

యుద్ధం జరుగుతోంది. గురువారం ఘర్షణకు సంబంధించి 150 మంది టిడిపి కార్యకర్తలపైపోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేశారు. గతేడాది డిసెంబర్ 16వ తేదీన మాచర్లలో వైసిపి, టిడిపి మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చెల్లరేగాయి. దాదాపు మూడు నెలల పాటు మాచర్ల పట్టణంలో 144 సెక్షన్ అమలు చేశారు. టిడిపి కార్యకర్తలను పరామర్శించేందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేశ్‌ను కూడా రానివ్వకుండా శాంతిభద్రతల సమస్యను సాకుగా చెప్పారు. వినుకొండలో కూడా అదే రీతిలో లోకేశ్ పర్యటన అడ్డుకోవడానికి వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని టిడిపి నేతలు విమర్శిస్తున్నారు. 144 సెక్షన్ పేరుతో లోకేశ్ పర్యటనను అడ్డుకుంటే టిడిపికి సానుకూలత వస్తుందని, అందువల్ల ఎత్తివేయడం మేలని కొంత మంది ప్రజా ప్రతినిధులు పోలీసు అధికారులకు సూచించినట్టు తెలిసింది. లోకేశ్ పర్యటనను సాగనిచ్చి ఆయన విమర్శలకు దీటైన జవాబు ఇవ్వడం మేలని వైసిపి ప్రజా ప్రతినిధులు యోచిస్తున్నారు. లోకేశ్ చేసే వ్యక్తిగత విమర్శలకు తగినరీతిలో జవాబు చెబుతామని సీనియర్ నాయకులంటున్నారు.

10 ఓపీ కేంద్రాల నిర్మాణపనులు ప్రారంభం

మా స్కాన్ అధినేత రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం అదనంగా మరో 10 ఒపి నమోదు కేంద్రాలకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం శంకుస్థాపనచేశారు. ఇందుకోసం ప్రముఖ రేడియాలజిస్టు, మా స్కాన్ అధినేత డాక్టర్ ఆదినారాయణ రెండు లక్షల రూపాయల చెక్ ను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి ఒ పి కి రోజుకు రెండు వేల నుంచి మూడు వేల మంది రోగులు వస్తున్నారని, కేవలం ఆరు నమోదు కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నట్లు చెప్పారు. దానివల్ల రోగులు వారి సహాయకులు అనేక అవస్థలకు గురవుతున్నామని, సకాలంలో వైద్యుల వద్ద కు రోగులు చేరుకోలేక పోతున్నారని, అందుకే, మరో పది ఒ పి నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. దీని కోసం రెండు మూడు లక్షలు ఖర్చు అవుతుందని ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిర్ణయించారు.

అయితే మా స్కాన్ అధినేత డాక్టర్ ఆదినారాయణ వీటి నిర్మాణం కోసం ముందుకు వచ్చారు. ఓపి నమోదు కేంద్రాల ఖర్చు కోసం రెండు లక్షల చెక్ ను హెచ్ డి ఎస్ పేరు పై ఇచ్చారని చెప్పారు. మా అడ్వాన్సడ్ డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ఎంతో మంది రోగులకు ప్రాణవాయువు గా నిలుస్తోందని చెప్పారు. కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుస్సుపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్
ప్రభుత్వం ఆగస్టు నుంచి ప్రారంభించే జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మిషన్ ఇంద్ర ధనుష్‌పై శుక్రవారం మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సిలో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం వాల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహసిల్దార్ జీవీ రామ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తట్టు, దద్దుర్లు నూటికి నూరు శాతం రూపుమాపాలని లక్ష్యంతో ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు. వ్యాక్సినేషన్ వేయించుకొని 0-2, 0-5 వయసులోపు పిల్లలు, గర్భిణులు సమీపంలోని సచివాలయాల్లో గాని, హెల్త్ సెంటర్ లో కానీ సంప్రదించి వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ మూడు విడతలుగా వాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. తొలివిడత ఆగస్టు 5 నుంచి 12 వరకు, రెండో విడత సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు, మూడో విడత అక్టోబర్ 9 నుంచి 14 వరకు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. కావున వ్యాక్సినేషన్ వేయించుకొని పిల్లలు, గర్భిణీలు ఆయా తేదీలలో హెల్త్ సెంటర్లలో ఉచితంగా వేసే టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఎన్ఆర్ఐలో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్
కోస్టల్ ఆంధ్రాలోనే మొట్టమొదటి సారిగా ఎన్నారై హాస్పిటల్‌లో అరుదైన స్టంట్ అమర్చు విధానాన్ని ఆర్బిటాల్ యథిరెక్టమీ మరియు ఆప్టికల్ కోహిరెన్స్ టుమాగ్రఫీ (ఓసిటీ) ప్రక్రియ ద్వారా ఇద్దరు రోగులకు విజయవంతంగా నిర్వహించినట్లు శుక్రవారం వైద్యులు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రధానంగా గుండె రక్తనాళాల్లో చేరి గడ్డ కట్టిన కాల్షియంను శుభ్రపరిచి, స్టంట్ అమర్చడానికి రక్తనాళాలను వెడల్పు చేసి, గుండె రక్తనాళాల్లో స్టంట్ అమర్చడం సులభతరం అవుతుందని, ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయని వైద్యులు తెలిపారు. చికాగో నగరంలో పనిచేస్తున్న ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డాక్టర్ ఆవుల సురేంద్ర పర్యవేక్షణలో ఈ ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. విజయవంతంగా ప్రక్రియ పూర్తి చేసిన వైద్యులను ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు అభినందించారు.

ఎర్రబాలెంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్
నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో భాగంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన సొంత నిధులతో సంజీవని ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథం ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. శుక్రవారం మంగళగిరి మండలం, యర్రబాలెం గ్రామం రామాలయం వద్ద ఆరోగ్య రథం ఉంచి ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి తెలుగు మహిళా నాయకులు ఆకుల జయసత్య మాట్లాడారు.

కంప్యూటర్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి పట్టణంలోని ఐదో వార్డు యానాదుల కాలనీ (అంబేద్కర్ కాలనీ)లో నివాసం ఉంటున్న భవ్య మహాలక్ష్మికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి స్థానిక వైసిపి కార్యకర్తల ద్వారా శుక్రవారం కంప్యూటర్ అందజేశారు. విజయవాడ లయోలా కళా శాలలో మొదటి సంవత్సరం బిటెక్ చదువుతోంది.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 23,649
మిర్చి ఎగుమతి	: 24,489
మిర్చి నిల్వ	: 8,292

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,500 - 23,500
నెం.5	10,000 - 22,000
273	15,500 - 21,000
341	11,500 - 23,000
సూపర్10	10,500 - 12,600
	నాన్ ఎసి
తేజ	11,000 - 24,200
బడిగి	12,000 - 26,000
దేవనూరు డీలక్స్	14,300 - 18,000
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	10,000 - 20,500
341	12,000 - 22,000
తేజ	11,000 - 24,500
బడిగి	13,000 - 25,000
దేవనూరు డీలక్స్	21,500 - 21,500
తాలుకాయలు	6,000 -13,000

కెఎల్‌యులో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్శిటీలో శుక్రవారం బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. సిఐ శేషగిరిరావు తెలిపిన వివరాల ప్రకారం వడ్డేశ్వరం కెఎల్ యూనివర్శిటీలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని తెలియడంతో ఘటనా స్థలానికి వెళ్లి, తహశీల్దార్ మర్రిరెడ్డి నాగిరెడ్డితో కలిసి విచారణ చేపట్టినట్టు తాడేపల్లి పోలీస్ స్టేషన్ సిఐ శేషగిరిరావు శుక్రవారం తెలిపారు. కర్నూలుకు చెందిన గడ్డం రామిరెడ్డి, జయలక్ష్మిల రెండవ కుమారుడు అయిన గడ్డంప్రదీప్ రెడ్డి (18) ఇంటర్మీడియట్లో 980 మార్కులు సాధించి, కెఎల్ యూనివర్శిటీలో తన అన్నయ్య అయిన రవీంద్రరెడ్డి కూడా ఇక్కడే చదవడంతో తన బాల్య స్నేహితుడైన వేణుగోపాలరెడ్డితో కలిసి బిటెక్ మొదటి సంవత్సరంలో చేరాడు. పది రోజుల క్రితం ఇక్కడకు వచ్చిన ప్రదీప్ రెడ్డి ప్రతి రోజూ అన్నయ్యతో మాట్లాడుతూనే ఉన్నాడని, ఎటువంటి ఆందోళన చెందలేదని చెబుతున్నాడని, స్నేహితులు మాత్రం అమ్మా నాన్న గుర్తుకు వస్తున్నారు, ఇంటికి వెళ్లాలని చెప్పినట్లు ఆయన తెలిపారు. బహుశా ఆ కారణం చేతనే కెఎల్ యూనివర్శిటీ బాయిస్ హాస్టల్ బాత్రూమ్లో ఉన్న పైపుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడని, జరిగిన ఈ సంఘటనపై అన్నయ్య రవీంద్రరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు సిఐ శేషగిరిరావు తెలిపారు.

విద్యార్థులను విచారిస్తున్న తాడేపల్లి సిఐ శేషగిరిరావు

ధ్రువీకరణ పత్రాలు అందజేత

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని దీనికి నిదర్శనం జగనన్న సురక్ష పథకం పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసిం పీరా అన్నారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీపీ హెప్సీబా, ఉప ఎంపీపీలు షేక్ ఖాసింబి. కె సాంబశివ రావు,రాష్ట్ర సంస్కృతీ విభాగ కన్వీనర్ సిహెచ్ సాంబశివరావు ,తహశీల్దార్ మహబూబ్ సుభాని,ఎంపిడిఒ రాజగోపాల్ .ఎంఈఓ బాల సుబ్రహ్మణ్యం, ఎంఎఒ బి.సుధా రాణి,ఎపిఎం సుబ్బారావు , సర్పంచ్ దాసరి పద్మారావు. ఉప సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు.

రఘునాథరెడ్డి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తాడేపల్లి: రాష్ట్ర కనీస వేతనాల అడ్వైజరీ బోర్డు చైర్మన్‌గా ఒంటెద్దు రఘునాథరెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక సిఎస్ఆర్ కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరిరావు, జలవనరుల శాఖ మంత్రి అం బటి రాంబాబు హాజరై మాట్లాడారు.

స్టెమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు: ఆంధ్రప్రదేశ్ సిలబం అసోసియేషన్ ఈనెల 23న స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో నిర్వహించిన స్టేట్ లెవల్ సిలబం చాంపియన్ షిప్ లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని కరస్పాండెంట్ ఫాదర్ రెవ రెండ్ భరత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. 9వ తరగతి విద్యార్థి బి.నిశాంత్, 8వ తరగతి విద్యార్థి డి. గని, 6వ తరగతి విద్యార్థి బి.సంజన గోల్డ్‌మెడల్స్ సాధించారన్నారు.

వికాస్ నేత రాజశేఖర్ కు నివాళి

ప్రజాశక్తి -ఎఎన్‌యు: నాగార్జున విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంరక్షణకై పాటుబడిన గొప్ప వ్యక్తి బి .రాజశేఖర్ అని వర్సిటీ విసి ఆచార్య పి.రాజ శేఖర్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ సూపరిం టెండెంట్ గా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ ఎం ప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా రాజ శేఖర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువ లేనివని కొని యాడారు. రాజశేఖర్ లేని లోటు తీర్చలేనిదని అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం బి.రాజశేఖర్ సంస్మరణ సభ నిర్వహించారు. గౌరవ అతిథులుగా విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రస్తుత వికాస ప్రెసిడెంట్ టి.అనిల్ సభాధ్యక్షత వహించారు.

ప్రకటన
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం:182/2022

బిట్వీన్:
కోనేటి రామ కోటేశ్వర రావు .....వాది
మరియు
చిల్లర వెంకట గౌరి దేవి ...ప్రతివాది
టు,
చిల్లర వెంకట గౌరి దేవి, తండ్రి.డి.వి.రామ్ ప్రసాద్, పండరీపురం, గుంటూరు సిటీ & జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:07-08-2023న ఉ.గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:07-08-2023

బుర్రా మనోజ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 278/2022, I.A.No:279/2022 & I.A.No.280/2022 in O.S.No:314/2014

బిట్వీన్:
షేక్ రజియా. ....పిటీషనర్లు/వాది
మరియు
షేక్ మస్తాన్(డైడ్) వగైరాలు
... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
టు,
R-3/Proposed D-3: షేక్ మొబిన, తండ్రి.లేటు మస్తాన్,
R-4/Proposed D-4: షేక్ ఉస్మాన్, తండ్రి.లేటు మస్తాన్,
R-5/Proposed D-5: షేక్ తహేరా, తండ్రి.లేటు మస్తాన్,
R-6/Proposed D-6: షేక్ నాగుల్ మీరా, తండ్రి.లేటు మస్తాన్,
అందరి నివాసము, 6వలైను సంగడిగుంట, గుంటూరు సిటీ.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం:278/2022ను 1వ ప్రతివాది చనిపోయినందున ఆయన స్థానే 3 టు 6 లను ప్రపోజ్డ్ ప్రతివాదులుగా చేర్చమని, ఐ.ఎ.నెం:279/2022ను to set aside abatement order ను రద్దుపరచమని మరియు ఐ.ఎ.నెం: 280/2022ను L.R's పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును క్షమించమని కోరుతూ దాఖలు చేసిన పిటీషనులలో 3నుండి6 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/ నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:22-08-2023న ఉ.గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-08-2023

మూలె వెంకట సుబ్బా రెడ్డి,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్:70328 71730

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No.85/2021

బిట్వీన్
వాసా వెంకట నారాయణ ...వాది
Vs
శరణం రామ్మోహన్ రావు మరియు వగైరాలు
...ప్రతివాదులు

To
1.తొండెపు తనుజ W/o శ్రీ కృష్ణ హరిప్రసాద్, డోరునెం.8-678, మెయిన్ బజార్, మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా, మంగళగిరి డి.యం.సి.
2.తల్లం జగన్మోహన్ రావు, S/o సుబ్బారావు, డోరునెం.1-3/23-3, సిమెంట్ రోడ్, విద్యధారపురం, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ డి.యం.సి.
3.శ్రీమతి నాగండ్ల రాధ కుమారి W/o సీతారామంజనేయులు, డోరునెం.3-1-98, అంబేద్కర్ రోడ్, రామరాజ్య నగర్, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ డి.యం.సి.
4.అడవి నాగేశ్వరరావు S/o నారాయణ మూర్తి, డోరునెం.20-3/1-93, శివా సదనం, ఆయొధ్య నగర్, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ డి.యం.సి.

పై నెంబరు దావాను వాది మీ పై డిక్లరేషన్ నిమిత్తం దాఖలు చేసి కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి ఉత్తర్వుల మేరకు ది.31-07-2023న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తీర్మానింపబడును అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడం అయినది.
వాయిదా:31-07-023

ఇట్లు
లంకా శివరామ్ ప్రసాద్,
వాది తరుపు న్యాయవాది.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు ఖమ్మం
M.V.O.P నెం. 589/2022

బిట్వీన్:
తాళ్ళూరి ఉదయ్‌శ్రీ ...క్లయిమ్ పిటీషనర్
మరియు
1). Sk. భాష
2). B.వీరాంజనేయులు
3). చోలమండలం M/s జనరల్ ఇన్సూరెన్స్ కం.లిమిటెడ్ రిప్ర.బై బ్రాంచ్ మేనేజర్, విజయవాడ
...రెస్పాండెంట్స్

నోటీసు

R1:షేక్ భాష తండ్రి చిన్న జాన్, వయస్సు 34 సం॥, వృత్తి:డ్రైవర్ ఆఫ్ అశోక్ లేల్యాండ్ ట్రాలీ బేరింగ్ నెం. AP39TU8419, నివాసం ఇం.నెం.1-128/1, మంచికల్లు గ్రామం, రెంటచింతల (మం), గుంటూరు జిల్లా, A.P
R2:బొద్దుకూరి వీరాంజనేయులు తండ్రి.వెంకయ్య, వృత్తి:ఓనర్ ఆఫ్ అశోక్ లేల్యాండ్ ట్రాలీ బేరింగ్ నెం. AP39TU8419, నివాసం:ఇం.నెం.5-67, చర్చ్ వీధి, రెంటల గ్రామం, రెంటచింతల (మం), గుంటూరు జిల్లా, A.P

నోటీసు

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్ రెస్పాండెంట్ నెం.1& 2 అయిన మీ పైన మోటార్ వాహన ప్రమాద నష్ట పరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట MVOP దావా దాఖలు చేసినారు. ఇట్టి దావా ది.17-08-2023న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని ది.17-08-2023న ఉ॥గం॥10-30ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
ఖమ్మం
ది:28-07-2023

చింతల వెంకట్, న్యాయవాది,
ఖమ్మం, సెల్:9347033904.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE : NARASARAOPET
I.P.NO.49 OF 2023

Between:
Dandu Jaya Chandra Reddy S/o. Muni Bhupathi Reddy, Hindu, aged about 60 years, R/o. 30-800, ABM Compound, Vinukonda town and Mandal, Palnadu District.
...Petitioner
And
1.Karri Venkayamma, W/o. Laskar Anjaneyulu, Hindu, aged about 60 years, R/o. Door No.31-615, Yenugupalem Road, Near Ankalamma Temple, Vinukonda town and Mandal, Palnadu District Cell No: 8897813741
2.Oruganti Saradamma, W/o. Ayodhya, Hindu, aged about 58 years, R/o. D.No.31-679, Yenugupalem Road, Near Ankalamma Temple, Vinukonda town and Mandal, Palnadu District Cell No.9966494846
3.Pagadala Sujatha D.No. No.127, Srinivasanagar, Near Venkateswaraswam vari Temple, Vinukonda Post and Mandal, Palnadu District. Cell No.6300130380
4. Surabhi Joseph Kumar, son of Issack, Hindu, aged about 55 years, R/o. ABM Compound, Near Chandamama Restaurant, Vinukonda Post and Mandal, Palnadu District Cell No. 8142196711
5.Surabattuni Rama Koteswara Rao, S/o. Ananthakoitaiah, Hindu, aged about 55 years, R/o. Kottapalem Village and Post, Vinukonda Mandal, Palnadu District, Cell No: 9441503005
6.Chaganti Srinivasa Rao, S/o. Venkateswarlu, Hindu, aged about 40 years, R/o.Nuzandla Village and Mandal, Palnadu District.,
7.Nagulapati Anjaneyulu, S/o. Not known, Hindu, aged about 55 years, R/o. Door No.31-164-1, Yenugupalem Road 1st line, Railpet, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No.9885116279
8.Srirama Cheetipata Sambasiva Rao, S/o. Yallamanda, Hindu, aged about 72 years, R/o. Door No.31-696, Near Ankalamma Temple, Yenugupalem Road, Vinukonda Post and Mandal, Palnadu District.
9.Addagiri Taraka Ram, S/o. Gurunadham, Hindu, aged about 40 years, C/o. Hema Trading Company, Yenugupalem Road, Ankalamma peta, Near Keerthi Cine Theatre, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No:9440207841
10.Koppuravuri Satyanarayana, S/o. Venkateswarlu, Hindu, aged about 50 years, R/o. Door No.3/247, Mundlamudi centre, Ragichettu Gondideggera, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No. 9030604205
11.Cheerapureddy Venkata Reddy, S/o.Danapu Reddy, Hindu, aged about 47 years, R/o. Maszeed Manyam, Near Anjaneyulu Water Plant, Railpet, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No 9701118235
12.Sivaji Pedda Koteswara Rao, S/o. Peda Rangaiah, Hindu, aged about 65 years, R/o. Door No.31-835/2, Srungarapuvanam, Near Mahalakshmi Ammavari Gudi, ward No.13, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No 9440713471
13. Kota Venkateswara Rao, S/o. Tirupalu, Hindu, aged about 45 years, R/o.Opp. Srinivasa Tiles, Markapuram Road, Vinukonda Post and Mandal, Palnadu District,Cell No 9440368198
14.Perugupalli Venkata Rao, S/o. Veeraiah, Hindu, aged about 72 years, R/o. Door No.31-26, Railpet , Ward No.11, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No 7013270513
15.Deekonda Venkatachari, S/o. Subbarayachari, Hindu, aged about 45 years, C/o. Achari Car Travels, Opp. Junior College Gate, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No 9885808085, 8341124124
16.Poolaguju Varaprasada Rao, S/o. Basavaiah, Hindu, aged about 42 years, R/o. Door No.30-254,ABM Compound, Ward No.10, Saradamba Complex , beside the house of D.J. Luka, Advocate, Vinukonda Cell No.9989363193
17.Revi Srinivasa Rao, S/o. Not known, Hindu, aged about 50 years, R/o. C/o. Anumanamudi Prasannanjaneyulu, Jandachettu Line, Pedakamcharla Village and Post, Vinukonda Mandal, Palnadu District, CellNo9492904609
18.Penugonda Nageswara Rao, S/o. Lakshminarayana, Hindu, aged about 40 years, R/o. Door No.7-33/2, 18th ward , Bosubomma Centre, Opp. Vasavi Kalyanamandapam, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No.9885239474
19.Ganasala Mohana Rao, S/o. Brahmaiah, Hindu, aged about 52 years, R/o. Door No.30-353/3, WardNo.10, beside Nataraj Hotel, Back side of Sri Sai Hospital, Vinukonda Post and Mandal, Palnadu District, Cell No9000187137
20. Dampuri Suresh Babu, S/o. Tirupalu, Hindu, aged about 42 years, R/o. Door No.19-8-112/9, Etukuru Road, Ward No.19, Chakalakunta, Guntur post and Mandal, Cell No.939223868
21. Official Receiver, District Court Compound, Guntur ...Respondents /Creditors

పై నెంబర్ పిటీషనర్ ను ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయంచమని ఇంసాల్వన్సీ పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ పై ఎవ్వరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.21.08.2023 న ఉదయం గం 10.30 నిలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోర్టు వారి ఉత్తర్వులతోఇందుమూలముగా తెలియ పరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో మేరకు)

యర్రం రెడ్డి సీతారామిరెడ్డి
అడ్వొకేట్ మరియు పబ్లిక్ నోటరీ
బ్యాంక్ స్ట్రీట్, అరండల్ పేట :
నరసరావుపేట-522 601

ఘర్షణ ఘటనలో ఎమ్మెల్యే గన్‌మెన్ ఫిర్యాదు మేరకు

టిడిపి శ్రేణులపై కేసు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గన్‌మెన్ షేక్.నబీ సాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వినుకొండ పట్టణ సిఐ సాంబశివరావు శుక్రవారం తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం బొల్లాపల్లి మండలం వడ్డేంగుంటకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కాన్వాయ్ వెళ్తుండగా పట్టణంలోని కారంపూడి రోడ్డు జీవాలయం వద్దకు రాగానే టిడిపి అనుచరులు ఎమ్మెల్యే కాన్వాయిని టిడిపి నాయకులు రాపర్ల జగ్గారావు అడ్డుకున్నారని, పీవీ సురేష్, గడిపూడి విశ్వనాథం ఎమ్మెల్యే కార్‌డోర్ తీశారని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. వారితో మాట్లాడేందుకు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కారు దిగేందుకు ప్రయత్నించగా పఠాన్ ఆయుఖాన్, తోమాటి కాశీ విశ్వనాథం, నర్రా కిషోర్, వీరగంధం ప్రశాంత్, మీసాల మురళీకృష్ణ, 150-200 మంది టిడిపి అనుచరులు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై దాడి చేశారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కాపాడేందుకు గన్‌మెన్ నబీ సాహెబ్, పోలీస్ సిబ్బంది ప్రయత్నించగా కొందరు వైసిపి అనుచరులు, టిడిపి అనుచరుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుందని, టిడిపి అనుచరులు సీసాలు ఇటుకలతో రాళ్లతో దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. గన్‌మెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ చెప్పారు.

సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్వో తదితరులు

ఫిర్యాదులకు వీల్లేకుండా ఓటర్ల జాబితా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఓటర్ల జాబితాకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించి నిష్పక్షపాతమైన విచారణ చేసి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తన ఛాంబర్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పల్నాడు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఆర్ఒ వినాయకం హాజరయ్యారు.

మహాశక్తి ప్రచార వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సైకో ముఖ్యమంత్రిని సాగనంపాలని టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం గర్నెపూడిలో మహాశక్తి ప్రచార వాహనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎన్టీఆర్, డాక్టర్ కోడెల శివప్రసాద్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళా సంక్షేమం టిడిపితోనే సాధ్యమన్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగి మహాశక్తి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.రామస్వామి, ఎ.అమరేశ్వరరావు, ఎ.సాంబయ్య, వందనాదేవి పాల్గొన్నారు.

మహాశక్తి ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రదర్శనలో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి తదితరులు

చిలకలూరిపేటలో ఆవాజ్ ఆధ్వర్యంలో మానవహారం

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

- పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల నిరసన ప్రదర్శనలు, మానవహారాలు
- నరసరావుపేట ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

ముప్పాళ్ల మండలం మాదలలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మణిపూర్‌లో మహిళలపై అమానుష అత్యాచారాలను, ఆకృత్యాలను వెంటనే అరికట్టాలని లౌకికవాదులు, ప్రజా సంఘాలు నరసరావుపేట పట్టణంలో శాంతిర్యాలీ చేశాయి. ర్యాలీకి సంఘీభావంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మణిపూర్ హింసాత్మక ఘటనలు ప్రపంచ దేశాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ మణిపూర్‌లో మారణహోమాన్ని, మహిళలపై అత్యాచారాల నివారణకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, అక్కడ శాంతిని నెలకొల్పాలని కోరారు. ఘటనలకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పార్లమెంట్లో పెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఏపీలోని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిష్టి, వివిధ సంఘాల నాయకులు డి.శివకుమారి, సిలార్ మసూద్, మస్తాన్ వలి, సయ్యద్ హుస్సేన్, బి.వెంకట్, యు.రంగయ్య, రామకృష్ణ, ఎన్.రామారావు, కె.కృష్ణ, జి.జాన్‌పాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆవాజ్ ఆధ్వర్యంలో స్థానిక కళామందిర్ సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. నాయకులు మాట్లాడుతూ కేవలం 28 లక్షల జనాభా గల అతి చిన్న రాష్ట్రమైన మణిపూర్లో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయని మండిపడ్డారు. మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని మతోన్మాద శక్తుల దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలని, ప్రజలు శాంతియుతంగా జీవించే పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ ఫైరోజ్, చిలకలూరిపేట కన్వీనర్ నూర్‌అహ్మద్, హుదా సొసైటీ అధ్యక్షులు అబ్బాస్‌ఖాన్, మాజీ కౌన్సిలర్లు బషీర్ మేస్త్రి, అనస్ ఖాన్, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, విల్సన్, అల్లాబక్షు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ మణిపూర్‌లో 3 నెలల నుండి హింసాకాండ జరుగుతుంటుంటే బయట ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడం దుర్మాగమైన చర్య అని మండిపడ్డారు. మణిపూర్ రాష్ట్రంలో ప్రజల మాన, ప్రాణాలు కోల్పోతున్న కేంద్రం స్పందించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు జి.బాలకృష్ణ జి.జాలయ్య, ఐ.సత్యనారాయణరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, పి.సైదా ఖాన్, వెంకట రామయ్య, టి.బ్రహ్మయ్య, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండలో నిరసన తెలుపుతున్న గ్రేస్ మహిళా మండలి

మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై హింస అత్యంత క్రూరమైనదని గ్రేస్ మహిళా మండలి అధ్యక్షులు దుగ్గి కీర్తన అన్నారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో గ్రేస్ మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. కీర్తన మాట్లాడుతూ మణిపూర్ ఘటనలో నిందితులపై రాష్ట్ర ప్రభుత్వం కానీ, అక్కడి అధికారులు కానీ చర్యలు తీసుకోకపోవడం దేశంలో మహిళల భద్రతనే ప్రశ్నిస్తోందన్నారు. మణిపూర్‌లో హింసాఖాండను ఆపేందుకు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలని కోరారు. కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు రాధమ్మ, సువార్త, సుశీల, పద్మజ, శైలజ, పాస్టర్ సామ్యూల్ పాల్గొన్నారు.

10న శాంతి ర్యాలి

ప్రజాశక్తి - వినుకొండ

మణిపూర్ హింసకు నిరసనగా అఖిలపక్ష సమావేశం స్థానిక యేసయ్యపురంలోని చర్చిలో నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నాయని విమర్శించారు. ఈ ఘటనలకు నిరసనగా ఆగస్టు 10వ తేదీన నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో ఎంఆర్ రోషన్ కుమార్, జె.బుజ్జిబాబు, కె.డేవిడ్, ఎన్.సాల్మన్‌రాజు, కె.హనుమంత్‌రెడ్డి, బి.వెంకటేశ్వర్లు, ఎ.మారుతి వరప్రసాద్, బి.శ్రీను, ఆర్‌కె.నాయుడు, ఆర్.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

వినుకొండలో సమావేశం అనంతరం ఐక్యతా అభివాదం చేస్తున్న నాయకులు

సాగర్ కుడి జలవిద్యుత్ కేంద్రం వద్ద ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

తమ సమస్యలు పరిష్కరించాలని నాగార్జున సాగర్ కుడి జల విద్యుత్ కేంద్రం వద్ద ఏపీ జెన్కో ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పలువురు మాట్లాడుతూ ఇపిఎఫ్‌ను జిపిఎఫ్‌గా మార్చాలని, పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులను, గ్రేడ్-2 జెఎల్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని, మృతిచెందిన గ్రేడ్-2 జెఎల్‌ఎంల ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్‌లిమిటెడ్ మెడికల్ పాలసీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎడిఇలు అక్బర్, మోహన్‌బాబు, రమణ, రాజారెడ్డి, ఎఇలు వెంకటేశ్వర్లు, రేవతి, అనిత,

ఉద్యోగులు బి.సూరజ్ చంద్, వెంకటేష్, రామకృష్ణ, తిరుపతిరావు, విజిత్ కుమార్,మంగ పాల్గొన్నారు.

చెరువుల్ని తలపిస్తున్న చేలు

ఎకరాకు రూ.7 వేలు ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం డిమాండ్

దుగ్గిరాలలో నీటమునిగిన పొలాలను పరిశీలిస్తున్న జొన్నా శివశంకర్ తదితరులు

ప్రజాశక్తి- దుగ్గిరాల

ముందస్తు పంటకు వచ్చే వరి విత్తనాలను అందించి రైతుల్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు దుగ్గిరాల పరిసర ప్రాంతంలో ముంపుకు గురైన చేలను శుక్రవారం రైతు సంఘం నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. వెద వరి సాగు పొలాలు చెరువుల్ని తలపిస్తున్నా యన్నారు. రైతుకు తీవ్ర నష్టం ఏర్పడిందని ఎకరాకు రూ. 7వేలు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దుగ్గిరాల మండలంలో ని వెదసాగు పొలాల్లో నీరు బయటకు వెళ్లేందుకు చాలా సమయం పడుతుందన్నారు. దీని ప్రభావం ఖరీఫ్‌తో పాటు రబీపై కూడా ఉంటుందన్నారు. కృష్ణా జిల్లాలో నెలరోజులు ముందు కోతకు వచ్చే వరి వంగడాలను రైతులకు సరఫరా చేస్తున్నారని, అదే విధంగా ఆర్‌బికెల ద్వారా ఇక్కడ రైతులకు కూడా ఉచితంగా విత్తనాలను అందజేసి రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు జెట్టి బాలరాజు, వై బ్రహ్మేశ్వర రావు నాయకులు ఎన్ యోగేశ్వరరావు, బి అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల పరిసర ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలు

పంట దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోవాలి : టిడిపి

చిర్రావూరు పంట పొలాల్లో నిరసన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి పైరు దెబ్బతిన్న రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని అందచేయాలనీ తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు అన్నారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో టిడిపి నాయకులు అకాల వర్షాలకు మునిగిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమర సుబ్బారావు మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన పూడుకు పోయిన డ్రైన్లు పూడిక తీయించాలని, రైతుల పంట పొలాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పంటల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఫ్లాకార్డులు పట్టుకొని, పంట పొలాలలో తెలుగుదేశం శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, టిడిపి తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతి బస్, చిర్రావూరు గ్రామ టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ నాయకులు పటాన్ జానీ ఖాన్, మేకల మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంకా (క)నీళ్లల్లోనే...

- చూసి వెళ్లడంతో సరిపెట్టిన అధికారులు
- మగ్గం గుంతలో నీళ్లతో కుంటుపడిన పనులు
- పట్టించుకోవాలని పేదల వినతి

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు ఎస్‌టి కాలనీలోని ఇళ్లను ఇటీవల కురిసిన వర్షాలతో నేటికీ నీళ్లలోనే నానుతున్నాయి. ప్రభుత్వ సహాయం మాత్రం నాలుగు రోజులు కావస్తున్నప్పటికీ అందడంలేదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. సుమారుగా 150 గృహాలు నీటిలో మునిగాయి. శుక్రవారం నాటికి కొంత తేరుకున్నప్పటికీ ఇంకా కొన్ని ఇళు నీటిలోనే ఉన్నాయి. నీటమునిగిన ఇళ్లనుండి పనులకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నామని, అధికారులు తక్షణ సాయం చేసి ఆదుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. వార్షలకు ప్రతి సారీ ముంపుకు గురవడంతో ఇబ్బందులు పడుతున్నామని శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

ఇంకా నీళ్లు ఉన్న గృహాలు

వంట చేసుకోవడానికి కూడా వీలులేదు

జి.మేరి, కాలనీ వాసి

ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో వంట చేసుకోవ డానికి కూడా వీలు లేకుం డా పోయింది. నాలుగు రోజులుగా నీళ్లలోనే నాను తున్నాము. అధి కారులు సాయం చేయడం లేదు. చుట్టూ నీళ్లలో ఉండటంతో అనారోగ్యాలు చుట్టుముడు తాయని ఆందోళనగా ఉంది. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలి.

పనుల్లేక పస్తులు

పి.కోటి నాగుల్, చేనేత కార్మికుడు

అధికారులు హడావుడి తప్ప సహాయం ఏమాత్రం చేయడం లేదు. నాకు సొంత మగ్గం ఉంది. అయితే నేతన్న నేస్తం పథకం అందడంలేదు. వర్షాలతో మగ్గం గుంతలోకి నీళ్లు రావడంతో దాదాపు 20రోజల వరకు నేత నేసే అవకాశం ఉండదు. జీవనం గడవాలంటే ప్రభుత్వం సాయం చేయాలి.

అధికారులు స్పందించి సాయం చేయాలి

కె.వెంకట తులసమ్మ, స్థానికురాలు

సొంత మగ్గం ఉంది. అయినా మాకు కూడా నేతన్న నేస్తం అందడం లేదు. ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకోవడం తప్ప అసలైన లబ్ధిదారులకు పథకాలు చేరడం లేదు. రత్నాల చెరువు ముంపు సమస్యలను పరిష్కరించడంతో పాటు తక్షణం కాలనీ వాసులకు ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

నాలుగు రోజుల నుండి నీళ్లల్లోనే..

వి.సత్యన్నారాయణ, చేనేత కార్మికుడు

ఇంట్లోకి నీళ్లు వచ్చి నాలుగు రోజులు అయ్యింది. రోజు పని చేసుకుని మగ్గం గుంటలో నీళ్లు రావడంతో పని కోల్పోయాము. నేతన్న నేస్తం వర్తించడం లేదు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం మా ఇళ్లను చూడటానికి కూడా రాలేదు. ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకుంటున్నాము.

జిఎంసి స్టాండింగ్ కమిటీకి ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) ఎన్నికకు 5గురు నామినేషన్లు దాఖలు చేశారని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల స్టాండింగ్ కమిటీ ఎన్నికకు ఈనెల 22న నోటిఫికేషన్ విడుదల కాగా, ఆగస్టు 11న ఎన్నిక జరుగుతుందని చెప్పారు. ఆగస్టు 1వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ, 2న నామినేషన్లు స్క్రూట్నీ నిర్వహించి, అర్హుల జాబితాను అదేరోజు ప్రకటిసామన్నారు. అలాగే 7 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉందని, అదే రోజు తుది జాబితా విడుదల చేస్తామన్నారు. 11న జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదేరోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు, చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు.

ఓటరు సర్వేపై సమీక్ష...

నగరంలో ఓటర్ సర్వేను వేగవంతం అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో నగరంలో జరుగుతున్న డోర్ టు డోర్ ఓటర్ సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్వేలో వెనుకబడిన బిఎల్‌ఓలతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలుకు సిఫార్స్ చేయాలని సూపర్వైజరి అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య,డి.రవీంద్ర, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య పాల్గొన్నారు.

కార్పొరేటర్లతో సమావేశం...

ప్రజా ప్రతినిధుల నుండి అందే ఫిర్యాదులు, ఆర్జీలను సంబందిత విభాగాధిపతులే ప్రత్యక్ష్యంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్ లో నగరంలోని కార్పొరేటర్లతో వార్డుల్లో అభివద్ధి పనులు, స్థానిక సమస్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి, అధికారులు తగు సూచనలు చేశారు.

రైతులకు తైవాన్ స్ప్రేయర్లు అందించాలి

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న జెసి, చైర్మన్, డిఎఒ

రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు రాయితీపై అందించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్.శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు, సలహామండలి సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ గుర్తించిన 27,651 మంది కౌలు రైతులకు పంటరుణ అర్హత కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. అలాగే 2389 మంది కౌలు రైతులకు రూ.15.35 కోట్లు పంట రుణాలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఇప్పటి దాకా 1650 క్వింటాళ్ల వరి బిపిటి-5204 రకం విత్తనాలు, ఏపీ సీడ్స్ వారు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేశారని జిల్లా మేనేజర్ తెలిపారు. 500 క్వింటాళ్ల వరి విత్తనాలు సరఫరాకు సిద్ధం చేశామన్నారు. టిష్యూకల్చర్ అరటి, బొప్పాయి పంటలను సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ ఇస్తున్న రాయితీని ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని వ్యవసాయ సలహామండలి సభ్యులు ప్రతిపాదించారు. ఆర్‌బికెల ద్వారా వ్యవసాయ శాఖ జింకు సల్ఫేట్ 21 శాతం సరఫరా చేయాలని, గ్రామాల్లోని డొండ రోడ్లకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయాలని సలహా మండలి చైర్మన్ కోరారు. పంట కాల్వల్లో డ్రైనేజి కాలువల్లోని పూడిక తీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జెసి ఆదేశించారు.

కమిషనర్‌ను సన్మానిస్తున్న కాంట్రాక్టర్లు

కాంట్రాక్టర్లకు నూరుశాతం బిల్లులు జమ

నగరాభివృద్ధికి కాంట్రాక్టర్లు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగర అభివృద్ధిలో కాంట్రాక్టర్లు కీలకమని, టెండర్ పొంది అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవారం గుంటూరు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేసిన పనులకు సంబందించిన బిల్లులను నూరు శాతం చెల్లించినందుకు కమిషనర్‌ని చాంబర్‌లో కలిసి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు టెండర్‌వేయాలన్నారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో పనుల నాణ్యతపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇటీవల జరిగిన పూడిక తీత పనులపై కూడా ఫిర్యాదులు అందాయన్నారు. అసోసియేషన్ ద్వారా పనుల్లో నాణ్యతా ప్రమాణాల్లో లోపం లేకుండా చేయాలని కాంట్రాక్టర్లకు తెలియచేయాలని, పనులను క్షేత్ర స్థాయిలో నేరుగా పర్యవేక్షణ చేస్తామని, ఎక్కడైనా లోపం ఉంటే సదరు పనులకు బిల్లులు చెల్లించబోమని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా రమేష్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో చేపడుతున్న పనులకు ఇప్పటి వరకు ఆమోదించిన ఫైళ్లకు సంబంధించి రూ.10.50 కోట్ల విలువైన బిల్లులకు ఏకకాలంలో చెల్లింపులు చేసిన కమిషనర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కమిషనర్ సూచించిన విధంగా పనుల నాణ్యతా ప్రమాణాలు విషయంలో రాజీపడకుండా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు శివనాగేశ్వరరావు, ప్రభాకర రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతంలో జనసేన సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి :ఇటీవల వర్షాలకు ముంపు గురైన రత్నాల చెరువులోని ఎస్టీ కాలనీ ప్రజలకు శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు చల్లపల్లి శ్రీనివాసరావు, పి మధు, సిహెచ్ బాబురావు, ఎన్ కామేష్, నందం మోహన్ రావు, మేకల సాయి తైదాలు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూప్ సభ్యుల విచారణ

- యానిమేటర్‌పై ఫిర్యాదు
- నివేదిక జిల్లా అధికారులకు అందజేత
- తమకు న్యాయం చేయాలని విచారణ అధికారులను కోరిన సభ్యులు

ప్రజాశక్తి-కారెంపూడి

కారెంపూడిలోని డ్వాక్రా గ్రూప్ సభ్యులను అధికారులు పూర్తిస్థాయిలో విచారించారు యానిమేటర్ ఉమా పరిధిలో 20 డ్వాక్రా గ్రూపులు ఉండగా సమీరా, సరస్వతి, సుల్తానా పొదుపు సంఘాలను అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ హనుమా నాయక్,శ్రీనిధి ఏజీఎం చిన్న బుల్లయ్యలు విచారించి నివేదికను శుక్రవారం డిఆర్డిఏ పిడి బాలు నాయక్ కు అందజేశారు. నివేదికను పరిశీలించిన పిడి బాలు నాయక్ యానిమేటర్ ఉమాకు షోకస్ నోటీసు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.యనిమేటర్ ఉమా శ్రీనిధి కింద రెండు లక్షల రూపాయలు తీసుకుంటే వడ్డీతో కలిపి అదనంగా 2 లక్షల 40 వేలు మూడు గ్రూపుల నుండి కట్టించిన మాట వాస్తవమేనని అధికారుల నివేదికలో సభ్యులు తెలిపారు. రెండు గ్రూపుల నుండి 24 నెలలు శ్రీనిధి ఖాతాలో జమ అయ్యాయని తిరిగి వారికి చేతల రూపంలో అందిస్తామని వెలుగు ఏపీఎం శివకుమార్ తెలిపారు. సమీరా గ్రూపు 23 నెలలు కట్టారని గ్రూపు సభ్యులు 24 నెలలు కట్టమని తెలపగా బ్యాంకులో పరిశీలించి తెలుపుతామన్నారు. పిడి బాలు నాయక్ ఆదేశాల మేరకు యానిమేటర్ ఉమా పై చర్యలు తీసుకుంటామని అన్నారు. తమకు న్యాయం చేయాలని డ్వాక్రా మహిళలు వెలుగు అధికారులను కోరారు. ప్రభుత్వం అందించిన రుణమాఫీకి ఒక్కొక్క సభ్యురాలు నుండి రూ.100, శ్రీనిధి లోనుకు రూ.500, డ్వాక్రాలో లోన్‌కు లక్షకు వెయ్యి రూపాయలు చొప్పున యానిమేటర్ ఉమా లంచం తీసు కుం టోందని, సమీరా డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు అమినా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంలో డిఆర్‌డిఎ పిడి పూర్తిస్థాయిలో పరిశీలించారు. చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

ఆలయాన్ని సందర్శించిన జమ్ము కాశ్మీర్ హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-అమరావతి

అమరేశ్వర స్వామివారి దేవస్థానములో శుక్రవారం జమ్ము కాశ్మీర్ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ తషిర బ్స్తాన్ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈఓ గోపి ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. శ్రీ అమంలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న జ్వాలాముఖి అమ్మ వారిని వారు దర్శించుకున్నారు.

అంకిత భావంతో పనిచేసే గుర్తింపు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని సాంఘిక సంక్షేమ గురుకులాల డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ కె. పద్మజ అన్నారు.శుక్రవారం స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మీ రాజ్యం పదవీ విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ లక్ష్మీ రాజ్యం నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల అభ్యున్నతికి కషి చేశారని ప్రశంసించారు. అనంతరం లక్ష్మీరాజ్యం ను శాలువలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు.

నివాళులర్పిస్తున్న ఈశ్వరరెడ్డి, విజయ్ కృష్ణా రెడ్డి తదితరులు

మాజీ ముఖ్యమంత్రి కాసుకు నివాళి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నేటి రాజకీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కాసు బ్రహ్మానందరెడ్డి 114 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్నాడు రోడ్డులో కె.బి.ఆర్ కళాశాల సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొన్నపాటి మాట్లాడుతూ విద్య, ఉపాధి అవకాశాలలో బిసిలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కాసు కుటుంబానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ మాజీ సభ్యులు యెన్నం వెంకట నర్సిరెడ్డి, పెట్లూరివారిపాలెం మాజీ సర్పంచ్ చల్లా నారపరెడ్డి, నాయకులు పొన్నపాటి విజయ్ కష్ణా రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కమిటీ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, కె బి ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్ కంచర్ల నరేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాసు బ్రహ్మానందరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్య క్రమంలో రైజ్ సంస్థ డైరెక్టర్ విశ్రాం త ప్రభుత్వ ఉద్యోగి చుక్కా విన్సెంట్ పాల్, న్యాయవాది ఎప్పాల అంజిరెడ్డి కాం గ్రస్ పార్టీ నాయకులు దార్ల రాజు, దాసరి శ్యాంబాబు, కారు చోల స్వప్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై సమీర్ బాషా బదిలీ

ప్రజాశక్తి-రెంటచింతల

ఎస్సై సమీర్ బాషాను బదిలీ చేస్తూ పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి శుక్రవారం ఉత్వరులు జారీచేశారు. సమీర్ భాషను స్పెషల్ బ్రాంచ్ కి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఈఆర్ లో ఉన్న శామ్యూల్ రాజీవ్ కుమార్ ను ఇక్కడ నియమించారు.

సామాన్యుడి సమస్య పరిష్కారానికే 'సురక్ష'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సామాన్యుడి సమస్య పరిష్కారానికి అండగా నిలిచిన జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైన ఫలితాలు సాధించిందని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని ధూళిపాళ్లలో శుక్రవారం జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో 1861 గృహాలు ఉండగా, సచివాలయ యంత్రంగం 1366 గృహాల్లో సర్వే చేసినట్లు చెప్పారు. ఈ సర్వేలో ప్రజల నుండి 392 అర్జీలు, అభ్యర్థనలు రాగా 366 అర్జీలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, సమస్యల పరిష్కారం చేశా మన్నారు.

పార్టీ అండగా ఉంటుంది

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్ :

ఇటీవల రోడ్డు ప్రమాడంలమతి చెందిన ఇరువురు మృత దేహాలను రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు శుక్రవారం సందర్శించి నివాళులర్పిం చారు. నారా యణపేట జిల్లా ముక్తల్ మండలం గుడుగండ్ల గ్రామ సమీపాన జాతీయ రహదారి 167 జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన షేక్ షుకర్, షేక్ బాషాలు మృతి చెందారు . ఈ విషయం తెలుసు కున్న మంత్రి, భౌతిక దేహాలను సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సాను భూతి తెలిపారు. మృతుల కుటుం బాలకు పార్టీ అండగా వుంటుందని వారికి చెప్పారు. మంత్రి వెంట మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాగుల్ మిరాన్ వున్నారు.

30న ఏకరూప పౌర స్మృతి పై సెమినార్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా: రేపు అనగా 30 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ కార్యాలయంలో ఏకరూప పౌరస్మృతి అంటే ఏమిటి, భారత దేశ ప్రజలపై దీని ప్రభావం పరిణామాలు అనే అంశాలపై సెమినార్ నిర్వహించనున్నట్లు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్ వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నరసరావుపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బి.సలీం వ్యవహరిస్తారని ముఖ్య వక్త గా ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సి.హెచ్.ఎల్.ఎన్ మూర్తి హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.607/2021

జలపాటి వెంకటేశ్వర్లు చనిపోతే ఆయన వారసులు
1.జలపాటి వెంకటరమణయ్య
2.జలపాటి వెంకట చలపతి
3.జలపాటి శ్రీనివాసులు
4.జలపాటి విజయకుమార్ .... వాదులు

వర్సెస్

1.జలపాటి అంకయ్య మరియు 9 మంది
..... ప్రతివాదులు

8వ ప్రతివాది అడ్రసు
జలపాటి వెంకటరమణమ్మ భర్త సత్యనారాయణ
వయస్సు 56సం॥లు, హిందూ,
ఆర్/ఓ. డోర్.నెం.84-13-1004/2
నగరపాలెం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం రాగోరి ప్రతివాదులు అయిన మీపైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు 8వ ప్రతివాది అయిన మీరు హాజరగుటకు వాయిదా తేది: 30.08.2023. ఆరోజు ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మాణం చేయుదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతిన)

ఇట్లు
గిద్దలూరు — నాగేళ్ళ అహల్య,
తేది:28-07-2023 — బి.కాం,.బి.ఎల్
వాది తరపు అడ్వకేటు, గిద్దలూరు.
సెల్ నెం.7780620803

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు ఖమ్మం
M.V.O.P నెం. 590/2022

బిట్వీన్:
Rayabarapu Ramarao ...క్లయిమ్ పిటీషనర్
మరియు
1).Sk. భాష
2).B.వీరాంజనేయులు
3).చోలమండలం M/s జనరల్ ఇన్సూరెన్స్ కం.లిమిటెడ్ రిప్ర.బై బ్రాంచ్ మేనేజర్, విజయవాడ
...రెస్పాండెంట్స్

నోటీసు

R1:షేక్ భాష తండ్రి చిన్న జాన్, వయస్సు 34 సం॥, వృత్తి:డ్రైవర్ ఆఫ్ అశోక్ లేల్యాండ్ ట్రాలీ బేరింగ్ నెం. AP39TU8419, నివాసం ఇం.నెం.1-128/1, మంచికల్లు గ్రామం, రెంటచింతల (మం), గుంటూరు జిల్లా, A.P
R2:బొద్దుకూరి వీరాంజనేయులు తండ్రి.వెంకయ్య, వృత్తి:ఓనర్ ఆఫ్ అశోక్ లేల్యాండ్ ట్రాలీ బేరింగ్ నెం. AP39TU8419, నివాసం:ఇం.నెం.5-67, చర్చ్ వీధి, రెంటల గ్రామం, రెంటచింతల (మం), గుంటూరు జిల్లా, A.P

నోటీసు

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్ రెస్పాండెంట్ నెం.1& 2 అయిన మీ పైన మోటార్ వాహన ప్రమాద నష్ట పరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట MVOP దావా దాఖలు చేసినారు. ఇట్టి దావా ది.17-08-2023న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని ది.17-08-2023న ఉ॥గం॥10-30ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఖమ్మం
ది:28-07-2023

చింతల వెంకట్, న్యాయవాది,
ఖమ్మం, సెల్:9347033904.

మదర్ థెరిస్సా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-రెంటచింతల

ప్రేమకు నోచుకోని అభాగ్యులకు తన జీవితం అంకితం చేసిన మహోన్నత మానవతామూర్తి మదర్ థెరిస్సా అని నేషనల్ క్వాలీటీ డాక్టర్ల బృందం (న్యూఢిల్లీ) సభ్యుడు డాక్టర్ ఎన్.రాజీవ్ కుమార్ అన్నారు. శుక్రవారం రెంటచింతల పీహెచ్సీ ఎదుట మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఆవి ష్కరించారు. విగ్రహదాత, మం డల పరిషత్ ఉపాధ్యక్షులు వై షోర్రెడ్డిని ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో డాక్టర్ మేరి, ఎంపీపీ చౌడేశ్వరి, డాక్టర్ ఎన్ కష్ణారెడ్డి, డాక్టర్ హేమ వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

NARASARAROPET MUNICIPALITY, NARASARAOPET
'e' – Procurement – Tender Notice

Tender Notice No.627/2023/E1, Dt.27-07-2023

1	Total No of Works	**1 No. of work** 33A/2023-24 – Short Tender 1st call.	**16 No's. of works** Nit.No.78A/2022-23 – (10th call), 148A/2022-23 – (6th call), 11A/2023-24 – (5th call) and 18A/2023-24 – (4th call) 72A/2021-22, 73A/2021-22, 78A/2021-22, 79A/2021-22, 83A/2021-22, 84A/2021-22, 87A/2021-22, 91A/2021-22, 92A/2021-22, 107A/2021-22 – (3rd Call) and 76A/2021-22, 105A/2021-22 – (2nd call).	**7 No's. of works** 26A/2023-24 to 32A/2023-24 – 1st Call.
2	Total Estimate Value of Works	**Rs.4,60,000/-**	**Rs.1,07,20,000/-**	**Rs.81,73,000/-**
3	Bid document download starting date.	28-07-2023 11:00 AM	28-07-2023 11:00 AM	28-07-2023 11:00 AM
4	Bid document download end date.	31-07-2023 04:00 PM	04-08-2023 04:00 PM	11-08-2023 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	31-07-2023 05:00 PM	04-08-2023 05:00 PM	11-08-2023 05:00 PM
6	(Nit.No.78A/2022-23, 22A/2023-24 - (GGMP-2022-23 - GVWV & VSWS Funds), 148A/2022-23 (DMFT Grant) – 11A/2023-24, 72A/2021-22, 73A/2021-22, 76A/2021-22, 78A/2021-22, 79A/2021-22, 83A/2021-22, 84A/2021-22, 87A/2021-22, 91A/2021-22, 92A/2021-22 105A/2021-22 and 107A/2021-22 (15th Finance Commission Grant– 2021-22), 18A/2023-24, 23A/2023-24 to 25A/2023-24, 31A/2023-24, 33A/2023-24 (Municipal General Funds), 32A/2023-24 - (APHCL Grant/Municipal General Funds)			

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

అగ్రిబిజినెస్‌కు కేంద్రబిందువు అమరావతి

కెసిసిఐ డైరెక్టర్ అమిత్ జోషి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

అమరావతి ఆహార ఉత్పత్తులకు, వ్యవసాయ వ్యాపార రంగానికి కేంద్ర బిందువుగా ఉందని నాలెడ్జ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డైరెక్టర్ అమిత్ జోషి అన్నారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి శ్రీ పార్చ్యూన్ గ్రాండ్ లో జరిగిన 'కాన్ క్లేవ్' కార్యక్రమం జరిగింది. ఆహార ఉత్ప త్తులు, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపార యజమానులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. భారత ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎపి ఛాంబర్స్, కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీలు సహకారం అందించాయి. ఎపి చాంబర్స్ అధ్యక్షులు పి.భాస్కరరావు, కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాథరావు, కెఎల్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాసులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. భాస్కరరావు మాట్లాడుతూ న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో నవంబర్ 3,5 తేదీలలో జరగనున్న వరల్డ్ ఫుడ్ ఇండియా-2023 ప్రమోషన్ గురించి వివరించారు. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా ఆహార ఉత్పత్తుల పరిశ్రమల అధినేతలు రానున్నట్లు చెప్పారు. శ్రీనివాసులు మాట్లా డుతూ అగ్రిబిజినెస్ తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ అనేది ప్రభుత్వ ప్రధాన రంగాలని, రానున్న కాలంలో ఆహార ఉత్పత్తుల పరిశ్రమలకు ఎక్కువ గిరాకీ పెరగనున్నట్లు తెలిపారు. యువత ఆ దిశగా ఆలోచించనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆహార ఉత్పత్తుల పరిశ్రమల వలన స్థానిక ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను యువత తమకు తాముగా సృష్టించుకోవడంతో పాటు పలువురికి ఉపాధి కల్పించిన వారవుతారని అన్నారు. నాబార్డ్ ప్రాజెక్ట్ లీడ్ కె. సుభాష్ కిరణ్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిబిజినెస్ లు అనే రెండు రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక విధానాలు, పథకాలతో

'కాన్‌క్లేవ్'కు హాజరైన ముఖ్యఅతిథులు, రైతులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక రాయితీలను అందించ నున్నట్లు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిబిజినెస్ యూనిట్ల అభివృద్ధికి పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ అనేది ప్రభుత్వానికి ప్రాధాన్యత కలిగిన ప్రాంతం అమరావతి అని అన్నారు. నాబార్డు డిజిఎం. ఎమ్మెస్ ఆర్.సి మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పరిశ్రమ వృద్ధి, ఉపాధి కల్పనకు గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎపిఇడిఎ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ పెద్ద స్వామి, కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కుమారవేల్ సుబ్రమణియన్, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ ఈఈ కార్యాలయం వద్ద నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

ఎపి విద్యుత్ జేఏసీ నిరసన

ప్రజాశక్తి-తెనాలి

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఎపి పవర్ జేఏసీ తెనాలి డివిజన్ ఆధ్వ ర్యంలో చేపట్టిన నిరసనలు శుక్రవారం రెండో రోజుకు చేరాయి. పవర్ జేఏసీ రాష్ట్ర నాయ కత్వం పిలుపు మేరకు విద్యుత్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ డివిజన్ చైర్మన్ రాజు, కార్య దర్శి పివి సుధీర్ మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే తదుపరి కార్యాచరణలో నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ జేఏసీ కన్వీనర్ ఆర్.మోహన్, ఏఈలు దుర్గారావు, లక్ష్మీనారాయణ, బి. శ్రీని వాసరావు, ఇస్మా యిల్ బేగ్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో స్త్రీ శక్తి సంక్షేమంలో భాగంగా శుక్రవారం రాత్రి మంగళగిరి మండలం, పట్నానికి చెందిన మహిళలు శిక్షణ పొందారు. శిక్షణ పొందిన 40 మందికి కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు ఎ. భూలక్ష్మి, ఎ. జయసత్య, ఎం.వైష్ణవి, వి. ఆశా బాల,కె.రమాదేవి, డి పద్మజ పాల్గొన్నారు.

వినర్చర్ ఐటీతో గుప్తా, చంద్రకళ కళాశాలల అవగహన ఒప్పందం

ప్రజాశక్తి-తెనాలి

కళాశాల ప్రతినిధులతో వినర్చర్ ఐటి బృందం

పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పట్టణానికి చెందిన విన ర్చర్ ఐటి సంస్థ ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేస్తోంది. దీనిలో భాగంగా స్థానిక గుప్తా డిగ్రీ కళాశాల, చంద్రకళ పీజీ కళా శాలలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. విద్యార్థులకు ఐటీ రంగాల్లో మెరుగైన శిక్షణతో పాటు, ఆక ర్షణీయమైన వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వినర్చర్ ఐటి సంస్థ డైరెక్టర్ వి.సంపూర్ణ కుమార్ చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఒప్పంద కార్య క్రమంలో టెక్నికల్ అండ్ సాఫ్ట్వేర్ విభాగాధి పతి ఎస్. అవినాష్ , బిజినెస్ హెడ్ కె. రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ జె. విజయ్‌కృష్ణ, వి.నాగరాజు, టి.అశ్విని, మేనేజర్ శ్రీని వాసరావు, ఎ.బాలగోపాల్, రాజేంద్ర పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ఎఎన్‌యులో శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మణిపూర్‌లో జరుగుతున్న వివిధ ఆకత్యాలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం విద్యార్థి, పరిశోధక సంఘాల నాయకులు శాంతి ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. యూనివర్సిటీలోని గాంధీ విగ్రహం నుంచి మెయిన్ గేట్ వరకు ర్యాలీగా వెళ్లి మానవ హారం నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు పలు నినాదాలు చేశారు. సుమారు 600 మంది విద్యార్థులు పరి శోధకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి పరిశోధకులు బి. హర్ష, పావనమూర్తి , కోటి యాదవ్ , పి .అభిషేక్ తదితరులు మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా మణిపూర్ లో రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో భాగంగా అక్కడ నివసించే ఒక వర్గంపై దాడి చేసి వారిని అమానవీయంగా హింసిస్తుండటం బాధాకరమన్నారు. ప్రపంచ దేశాల ముందు తలదించు కునేలా చేస్తున్నాయంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడ విల్లాలంటే ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధించాలని, అక్కడ బాధితులుగా ఉన్న వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారిని సురక్షిత ప్రాంతంలో ఉంచేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్ సంఘటనలపై రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని విన్నవించారు. మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, కేంద్రంలో ఉన్న పార్టీలు, మహిళా సంఘాలు, మహిళా కమిషన్లు స్పందించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు పరిశోధకులు అన్నారు.

యూనివర్శిటీలో నిర్వహిస్నున్న విద్యార్థులు, పరిశోధకులు

ప్రజాశక్తి-మంగళగిరి

మణిపూర్ ఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చంగయ్య అన్నారు. శుక్రవారం రాత్రి మంగళగిరి సిఐటియు కార్యాలయంలో మణిపూర్‌లో జరుగుతున్న ఘటనను నిరసిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంగయ్య మాట్లాడుతూ మణిపూర్‌లో దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ మణి పూర్ లో జరుగుతున్న దారుణాలను అరికట్టడంలో అక్కడ బిజెపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కార్య క్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పి.పూర్ణ, బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంగళగిరి సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకలు

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్: పెదనందిపాడు ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో పెదనంది పాడు, పత్తిపాడు,కాకుమాను,బాపట్ల జిల్లా పర్చూరు మండలాలలో ప్రతిభ కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నట్లు చారిటబుల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు దాసరి శేషగిరిరావు అరవపల్లి కృష్ణ ఒక ప్రక టనలో తెలిపారు. ఇంజనీరింగ్ లో 20వేల ర్యాంకు లోపు విద్యార్థులు మెడికల్,అగ్రికల్చర్ బీఎస్సీ,బీఫార్మసీ సీటు పొందే అర్హత కలిగిన విద్యార్థులు సిఎ 125 మార్కులు వచ్చిన పేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ ర్యాంకు కార్డు జిరాక్స్ కాపీలు ఒక పాస్ పోర్టు సైజ్ ఫోటోను జతపరిచి ఆగస్టు 5 లోపు పెదనందిపాడు సాయి మందిర్ లో అంద జేయాలని సూచించారు. ఇతర వివరాలకు సకల రమేష్ బాబు 630 3996945, జయప్రకాష్ 9490960532 ఫోన్ నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

రేపటి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలి: కేంద్ర ప్రభుత్వంలోని మోదీ సర్కార్ దుష్పరిపాలన నుంచి రైతులకు, సామాన్యులకు విడుదల కోసం ఈ నెల 30న విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగునున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి శుక్రవారం పిలుపు నిచ్చారు.

వారధి వద్ద పోలీస్ తనిఖీలు

ప్రజాశక్తి-తాడేపల్లి: కనకదుర్గ వారధి వద్ద తాడేపల్లి సిఐ శేషగిరిరావు ఆధ్వ ర్యంలో శుక్రవారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇటీ వల ఈ ప్రాంతంలో చైన్‌స్నాచింగ్‌లు, గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలి పారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిని, మైనర్లు నడుపుతున్న వాహనాలను సీజ్ చేశారు. అనుమానితుల నుంచి ఫింగర్ ప్రింట్ తీసుకోవడంతో పాటు డివైజ్‌ల ద్వారా తనిఖీలు చేస్తున్నారు.

సెలవుల్లోనూ విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

ప్రజాశక్తి-తెనాలి

వరుసగా రెండు రోజులు సెలవు దినాలైనప్పటికీ విద్యుత్ బిల్లులు చెల్లించే అవకాశం కల్పించినట్లు విద్యుత్ కార్యనిర్వాహక ఇంజనీర్ వివి చిరంజీవి శుక్రవారం తెలిపారు. మొహరం సందర్భంగా శనివారం, అలాగే ఆదివారం పబ్లిక్ హాలిడే అయినప్పటికీ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో బిల్లులు చెల్లించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో విద్యుత్ బిలుల్లు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాల్సిందిగా కోరారు.

దామర్ల రమాకాంతారావుకు నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

చేనేత ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిన మహోన్నత వ్యక్తి దామర్ల రమాకాంతారావు అని పలువురు ప్రముఖులు అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో రమాకాంతరావు 54వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలు మాట్లాడుతూ చేనేత ప్రజల కోసం ఆయన అనేక పోరాటాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కుబేర స్వామి, జి.ధనుంజయరావు, జై వరప్రసాదరావు, ఎం.వెంకటేశ్వరావు, ఆర్ పూర్ణచంద్రరావు, ఎ.తాతారావు, జి. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కి కంప్యూటర్లు, ప్రింటర్ అందజేస్తున్న రోటరీ సభ్యులు

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కంప్యూటర్లు, ప్రింటర్ వితరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయానికి రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో 50 వేల విలువ చేసే రెండు కం ప్యూటర్లు, ఒక ప్రింటర్‌ను రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నిర్వాహకులు తాడేపల్లి మండల తహశీల్దార్ మర్రెడ్డి నాగిరెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంల రోటరీ క్లబ్ సభ్యులను తహశీల్దార్ అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు పి.కిరణ్, కోశాధికారి జి.నాగ రాజేష్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి మాజీ అధ్యక్షులు ఎం.వివేకానంద రెడ్డి, మాజీ కార్యదర్శి కె.శివన్నారాయణ, శెట్టి రామకృష్ణ, ఆర్ సుకుమార్ రెడ్డి, కె.గోపిచంద్ రెడ్డి, జి.ప్రణీత్ పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు టిఫిన్, తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో ఎంటీఎంసీ పరి ధిలోని ప్రాతూరుకి చెందిన చిరువ్యాపారులు నల్లపు దుర్గారావు, కావూరు ఏసులకు శుక్రవారం వైసిపి గ్రామ నాయకులు టిఫిన్ బండి, తోపుడు బండిని అందజేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ నాయకులు బండి సత్యనారాయణరెడ్డి, ప్రాతూరు కోటేశ్వరరావు, సంకురు మరియబాబు పాల్గొన్నారు.

హైకోర్టు సీజేను కలిసిన కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను హైకోర్టు వద్ద శుక్రవారం జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఎఎస్‌పిగా రాఘవేంద్ర బాధ్యతలు స్వీకరణ

పల్నాడు జిల్లా ఎస్‌పిని కలిసిన ఎఎస్‌పి

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అదనపు ఎఎస్‌పి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా అదనపు ఎస్‌పిగా ఆర్. రాఘవేంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించిన అనంతరం పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు రాఘవేంద్రను ఎస్పీ అభినందించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎఎస్‌పి రాఘవేంద్ర మాట్లాడుతు పల్నాడు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కొరకు తనవంతు కృషి చేస్తానన్నారు. జిల్లా ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పాటు పడతానన్నారు. 2012లో డిఎస్పీగా నియమితులై మొదటగా విశాఖజిల్లాలోని చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్, కడప జిల్లా రాజంపేట, కర్నూలు జిల్లా నంద్యాల డిఎస్పీగా, కడప ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పనిచేసి ఇటీవల అదనపు ఎస్పీ గా రాఘవేంద్ర పదోన్నతి పొందారు. అనంతరం సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

కాలుష్యరహిత నగరానికి యునిడో సహకారం : కమిషనర్

యునిడో ప్రతినిధులతో సమావేశమైన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో కాలుష్య రహితంగా అభివృద్ధి పనులు చేపట్టడానికి యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (యునిడో) సహకరిస్తుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో యునిడో ప్రతినిధులు కమిషనర్‌ని కలిసి యునిడో సహకారంతో నగరంలో చేపడుతున్న పనులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా గుంటూరు నగరాన్ని మార్చుకోవడంలో యునిడో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫండ్ (జిఈఎఫ్) ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ఫండ్స్ మంజూరు చేసిందని, సదరు పనులు చివరి దశకు వచ్చాయని, త్వరలో గ్రిడ్ అనుసంధాన పనులు కూడా చేస్తామన్నారు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణకు కేటాయించిన ఈ-ఆటోల పనితీరును కూడా యునిడో పరిశీలిస్తుందన్నారు. యునిడో సహకారం వలన రానున్న కాలంలో గుంటూరు నగరం స్వచ్ఛ నగరంగా, కాలుష్యరహిత నగరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యునిడో బృందం సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్‌ని, క్షేత్ర స్థాయిలో ఈ-ఆటోల పనితీరుని పరిశీలించారు. కార్యక్రమంలో యునిడో ప్రతినిధులు డాక్టర్ నందపాల్ సింగ్, దీపికా సిరిపాల్, పి.వి.రమణారావు, జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన అధ్యాపకులతో అతిథులు

ఆర్‌విఆర్‌లో ముగిసిన టీచర్స్ ట్రైనింగ్

ప్రజాశక్తి-గుంటూరు:సాంకేతిక విద్యలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు శిక్షణ పొందటం అవసరమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో ఐఎస్‌టిఈ చాప్టర్ ఆధ్వర్యంలో కాలేజిలోని అధ్యాపక, సిబ్బందికి రెండ్రోజులపాటు నిర్వహించిన ఇండక్షన్ ట్రైనింగ్ ఫర్ టీచర్స్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది.ఈ శిక్షణా తరగతులకు హైదరాబాద్‌లోని శివశివానీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.రమణారావు, హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్-ప్రాక్టీస్ అండ్ హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆపరేషన్స్ ప్రొఫెసర్ కె.వి.ఎస్.కృష్ణమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాలు, విద్యా ప్రక్రియలను, అనుసరించాల్సిన విదానాన్ని, తద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచేందుకు విద్యార్థులకు అందించాల్సిన బోధనా విధానాన్ని వివరించారు. కళాశాలలోని ఉపాధ్యాయులు విద్యా బోధనతోపాటు ఆధునిక సాంకేతిక కోర్సులలో నైపుణ్యం పెంపొందించుకుంటూ మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించటం ద్వారా తమ కళాశాల నుండి మంచి ఫలితాలు సాధించుకోవటం జరుగుతుందని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ అన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కాలేజి ఐఎస్‌టిఈ చాప్టర్ కన్వీనర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, డాక్టర్ బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల్ని సంరక్షించు కోవాలి : జిల్లా కలెక్టర్

తాడికొండ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న కలెక్టర్, మహిళా అధికారులు, విద్యార్థులు తదితరులు

ప్రజాశక్తి - తాడికొండ

రోజు రోజుకు తరిగిపోతున్న అడవులను సంరక్షించుకోవలసిన అవసరం ఎంతో ఉందని, మనిషి మనుగడ పర్యావరణం మీదే ఆధారపడి వుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తాడికొండ లోని గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి వాసంతి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల సతీమణులు, మహిళా ఐఏఎస్‌లు అందరు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు తీసుకొని వెళ్తున్నారని, జిల్లాలో కలెక్టర్‌గా నేను, నా సతీమణి, సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా మహిళా అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దాదాపు 22 వేలకు పైగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. స్వచ్ఛమైన గాలి కూడా కరువవుతున్న ఈ రోజుల్లో మొక్కలను నాటి వాటిని సంరక్షించు కోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ఎంచుకో వటానికి కారణం ముఖ్యంగా పిల్లలకు చెట్ల వల్ల కలిగే లాభాలు తెలియజేయడానికని తెలిపారు. మొక్కలను అటవీ శాఖ, హార్టికల్చర్ విభాగం వారు ఉచితంగా పంపిణీ చేయటానికి ఆదేశాలు ఇచ్చామని, ప్రజలందరూ మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. గురుకుల పాఠశాలలోని ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించడం జరిగింది. జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పోషకాహార ప్రదర్శన స్టాలును ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, ఆర్ డి ఓ ప్రభాకర రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి మహ బూబ్ బాషా, డిఈఓ శైలజ, ఐసీడీఎస్ పీడీ మనోరంజని , సిపిఓ శేషశ్రీ , జిల్లా పౌర సరఫ రాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ, బీసీ కార్పొ రేషన్ ఈడి దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

2న జిల్లా కార్మిక సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ 'క్విట్ మోడీ సేవ్ ఇండియా' పేరుతో ఆగస్టు2న ఆలిండియా ట్రేడ్ యూనియన్ల జిల్లా సదస్సు జయప్రదం చేయాలని వివిధ యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి యం.హనుమంతరావు, ఐఎఫ్‌టియు(న్యూ) కార్యదర్శి కోటయ్య, ఐఎఫ్‌టియు నాయకులు టి.నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. విదేశాల నుండి వచ్చిన బ్రిటీషు వారు దేశాన్ని దోచుకుంటే, నేడు జాతీయవాదం ముసుగులో దేశాన్ని దోచుకుం టున్న బిజెపి, కార్పొరేట్ల నుండి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మితే ఏ విధంగా స్వావలంబన వస్తుందో మోడీ చెప్పడం లేదన్నారు. మేకిన్ ఇండియా పేరుతో ప్రచార ఆర్భాటమే తప్ప ఒక్క కొత్త పరిశ్రమ స్థాపించలేదన్నారు. సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి గనిరాజ్, సిఐటియు గుంటూరు తూర్పు కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. ఆగస్టు 6, 7 తేదీల్లో బైక్ ర్యాలీలు, 8న మానవహారాలు, 9వ తేదీన విజయవాడలో మహాధర్నా ఉంటుందని తెలియజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

విజేతలతో అతిథులు, కాలేజి సెక్రెటరీ, తదితరులు

చలపతి ఫార్మసీలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, ఐఎస్‌పిఒఆర్-ఏఎన్‌యు స్టూడెంట్ చాప్టర్, ఐఎస్‌పిఒఆర్ అమరావతి రీజనల్ చాప్టర్ సంయుక్తంగా నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. యాంటి మైక్రోబియల్ స్టీవార్డ్షిప్, క్లినికల్ అప్లికేషన్స్ అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. ముగింపు కార్యక్రమానికి చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ, కరెస్పాండెంట్ వై.సుజిత్ కుమార్ అధ్యక్షత వహించగా, ఏపి స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విలియంకేరీ, జిజిహెచ్ మానసిక వైద్యులు డాక్టర్ వి.వెంకటకిరణ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డాక్టర్ విలియం కేరీ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం యాంటీబయాటిక్ నిరోధకత ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ప్రమాదకరంగా అధిక స్థాయికి పెరుగుతోందని, కారణం కొత్త నిరోధకాలు పుట్టుకొస్తున్నాయని చెప్పారు. యాంటీబయాటిక్స్ తక్కువ ప్రభావవంతంగా మారటంతో చికిత్స కష్టంగా మారిందన్నారు. కొన్నింటిలో న్యుమోనియా వంటి సాధారణ అంటు వ్యాధులకు కూడా రోగులకు చికిత్స చేయడం అసాధ్యం అవుతుందన్నారు. అలాగే సుదీర్ఘకాలం రోగులు ఆసుపత్రులల్లో చికిత్స తీసుకోవటం వల్ల ఆర్థికభారం కూడా పెరుగుతుందని చెప్పారు. డాక్టర్ వి. వెంకటకిరణ్ మాట్లాడుతూ యాంటి బయోటిక్స్ విరివిగా వాడటం వల్ల కొన్ని సందర్భాల్లో మానసిక దుష్ప్రభావాలు కలుగచేయటమే కాకుండా నిరాశ, ఆందోళన కలిగిస్తాయని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామరావు నాదెండ్ల, వివిధ ఫార్మసీ సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. రెండ్రోజుల సదస్సులో 65కిపైగా ఈ-పోస్టర్లు ప్రదర్శించగా, వీటిలో కాకినాడ ఆదిత్య కాలేజి విద్యార్థి ఆలియారామ్‌కు ప్రథమ బహుమతి, చలపతి విద్యార్థి కె.భావన ద్వితీయ బహుమతి, శ్రీకాకుళం వెంకటేశ్వర ఫార్మసీ విద్యార్థి బి.ప్రవీణ్ తృతీయ బహుతులు గెలుచుకున్నారు. విజేతల కు నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేశారు.

ఇవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీలలో భాగంగా గుంటూరు ఆర్‌డీఓ కార్యాలయం ఆవరణలో భద్రపరచిన ఈవియం గోడౌన్ సీళ్లను,సీసీటీవి, భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, అడిషనల్ సిఇఓ వేంకటేశ్వరరావుతో కలసి పరిశీలించారు. అక్కడి నుండి చరవాణిలోని యాప్ ద్వారా వివరాలను అప్‌లోడ్ చేశారు. ఈ పరిశీలనలో డిఆర్‌ఓ కె.చంద్రశేఖర్‌రావు, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ సాంబశివ రావు, కలక్టరేట్ హెచ్.సెక్షన్ పర్యవేక్షకులు సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

ఎం.శ్రీనివాస్‌కు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి -ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనవర్సిటీలో ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేసిన మద్దు శ్రీనివాస్‌కు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి శుక్రవారం తెలిపారు. రీసెర్చ్ డైరెక్టర్ గా ఆచార్య టి. స్వరూపరాణి వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.